


# నేటి దిక్సూచి

www.netidiksuchi.com

తెలుగు దినపత్రిక

TGTEL/25/A3190




ప్రచురణ. రంగారెడ్డి, సంపుటి:01 సంచిక :153 ఎడిటర్ పి. అలివేలు పేజిలు : 04, వెల. 2రూ/ మంగళవారం- 29 - సెప్టెంబర్ - 2026

## భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు



- భారత, అంతర్జాతీయ కమోడిటీ మార్కెట్లలో ఇవాళ బంగారం, వెండి ధరలు ఊహించని విధంగా భారీగా కుప్పకూలాయి.
- ఎంసీఎక్స్ ట్రేడింగ్‌లో బంగారం 10 గ్రాములకు రూ.3,214 తగ్గగా, వెండి కేజీకి రూ.6,661 క్షీణించింది.

ఆంధ్రజ్యోతి, సెప్టెంబర్ 28: భారత, అంతర్జాతీయ కమోడిటీ మార్కెట్లలో ఇవాళ (సోమవారం) బంగారం, వెండి ధరలు ఊహించని విధంగా భారీగా కుప్పకూలాయి.

## విద్యార్థులకు ఊరట- ఆరో తరగతికి త్రిభాషా విధానం నుంచి మినహాయింపు

- ఇప్పటికే భాషలు ఎంచుకున్న విద్యార్థులకు ఇబ్బందులపై కేంద్రం కమిటీ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశం
- సీబీఎస్ఈ పరిధిలో దాదాపు 99 శాతం పాఠశాలల్లో మూడో భాష అమలవుతోందన్న కేంద్రం



ఢిల్లి : సీబీఎస్ఈ పాఠశాలల్లో చదువుతున్న ఆరో తరగతి విద్యార్థులకు సుప్రీంకోర్టు ఊరటనిచ్చింది. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఆరో తరగతి చదువుతున్న విద్యార్థులకు త్రిభాషా విధానం నుంచి మినహాయింపు ఇవ్వాలని కేంద్రం, సీబీఎస్ఈని ఆదేశించింది. ఇప్పటికే ఏడో, ఎనిమిది, తొమ్మిదో తరగతి విద్యార్థులకు ఇచ్చిన వెసులుబాటునే ఆరో తరగతి విద్యార్థులకు కూడా కల్పించాలని సూచించింది. 2027 ఏప్రిల్ 1 నుంచి త్రిభాషా విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపింది. సీబీఎస్ఈ కొత్త భాషా విధానాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సోమవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది.

# అమెరికా-చైనా కొత్త ట్రేడ్ డీల్.. పన్నులు పరస్పరం తగ్గింపు

- అమెరికా, చైనాల మధ్య సాగుతున్న వాణిజ్య చర్చల్లో భాగంగా ఇరుదేశాలు తాజాగా ఒక అంగీకారానికి వచ్చాయి.
- ఇరుదేశాలు పరస్పరం '30-ఫర్-30' పేరిట టారిఫ్ తగ్గింపు ఉత్పత్తుల జాబితాను విడుదల చేశాయి.




ఢిల్లి : సెప్టెంబర్ 28: అమెరికా, చైనాల దేశాల మధ్య సుదీర్ఘకాలంగా సాగుతున్న వాణిజ్య చర్చలు ఒక కొలిక్కి వచ్చాయి. ఇరుదేశాలు పరస్పరం '30-ఫర్-30' ఫార్ములా పేరిట టారిఫ్ తగ్గింపు ఉత్పత్తుల జాబితాను విడుదల చేశాయి. దీని ప్రకారం దాదాపు 30 బిలియన్ డాలర్ల విలువైన అమెరికన్ నాన్-సెన్సిటివ్ సరుకులపై సుంకాలు తగ్గించేందుకు చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ అంగీకరించగా, అమెరికా కూడా చైనా ఉత్పత్తులపై మిగతా..2లో

## కవిత గోల్ అదేనా అందుకే ఎన్నికల బరిలోకి దిగుతున్నారా?



- బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత, ఆమె తెలంగాణ రక్షణ పేరుతో సరికొత్త రాజకీయ పార్టీని స్థాపించారు.
- యువతలో స్వయం ఉపాధి, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి స్టార్టప్‌లకు తగిన నిధులు అందించడం.

హైదరాబాద్: తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత తెలంగాణలో జరిగే అన్ని ఎన్నికలలో పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారు. కవిత పోటీ చేయడం వల్ల ఏ పార్టీకి లాభం ఎవరికి నష్టం అసలు కవిత పార్టీ అనుకున్న స్థాయిలో ఓట్లను సాధిస్తుందా అన్న దానిపైన ప్రస్తుతం చర్చ జరుగుతుంది. త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ, తర్వాత జరగనున్న ఖైరతాబాద్ ఉప ఎన్నికల్లోనూ తెలంగాణ

# బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు పేరుతో పేదల భూములు కొల్లగొడితే ఊరుకునేది లేదు

- బహదూర్‌గూడలో బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న రైతులతో కేటీఆర్ సమావేశమయ్యారు.
- అవసరం ఉన్న మేరకు కాకుండా ఎక్కువ భూములు తీసుకొని దందా చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.



ఢిల్లి : శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కోసం సేకరించిన 5000 ఎకరాల్లో చాలా భూమి ఖాళీగా ఉందని, అక్కడ బుల్లెట్ ట్రైన్ టెర్మినల్ ఎందుకు ఏర్పాటు చేయడం లేదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. బుల్లెట్ ట్రైన్ కు తాము వ్యతిరేకం కాదన్న ఆయన అవసరం ఉన్న మేరకు కాకుండా ఎక్కువ భూములు తీసుకొని దందా చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. పేదల భూములు కొల్లగొడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. బహదూర్ గూడా బుల్లెట్ ట్రైన్ బాధిత రైతులతో తెలంగాణ భవన్‌లో కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి, నేతలు సమావేశమయ్యారు.

### ఫోటోలు తీసుకొని కేసీఆర్‌కు పంపాలి

తరాలుగా భూములు సాగు చేసుకుంటున్న తమను కబ్జాదారులు అంటున్నారని, పోలీసులతో బెదిరిస్తున్నారని రైతులు వాపోయారు. ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ తమకు పట్టాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చి చేయలేదని తెలిపారు. సమావేశానికి వస్తున్న రైతుల ఫోటోలను పోలీసులు తీసుకోవడాన్ని తప్పుపట్టిన కేటీఆర్.. తులం బంగారం ఇస్తామని, నెలకు రూ.2,500 ఇస్తామని హామీలు ఇచ్చి మోసం చేస్తే వారి ఫోటోలు పోలీస్ స్టేషన్లలో పెట్టాలని మండిపడ్డారు. పోలీసులు ఫోటోలు తీస్తే ఆ పోలీసుల ఫోటోలు తీసుకొని కేసీఆర్‌కు పంపాలని రైతులకు సూచించారు. మిగతా..2లో

## ఆసియా క్రీడల్లో ఈషా సింగ్‌కు వెండి పతకం.. సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు



- జపాన్‌లో జరుగుతోన్న 2026 ఆసియా క్రీడల్లో భారత షూటర్ ఈషా సింగ్ రజత పతకం సాధించింది.
- ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు.

హైదరాబాద్, సెప్టెంబర్ 28: జపాన్‌లో జరుగుతోన్న 2026 ఆసియా క్రీడల్లో భారత షూటర్ ఈషా సింగ్ రజత పతకం సాధించింది. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. ఆసియా క్రీడల్లో మహిళల 25 మీటర్ల పిస్టల్ వ్యక్తిగత విభాగంలో భారత స్టార్ షూటర్, తెలంగాణ ముద్దుబిడ్డ హైదరాబాద్ నగరానికి చెందిన ఈషా సింగ్ వెండి పతకం సాధించడం పట్ల ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఐదుసార్లు షూటాఫ్‌లలో ఒత్తిడిని ధైర్యంగా ఎదుర్కొని, స్వల్ప తేడాతో మిగతా..2లో

## బంగాళాఖాతంలో మరో వాయుగుండం - ఏపీకి వర్ష సూచన



వాయుగుండం ప్రభావంతో కోస్తాంధ్ర, రాయలసీమలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశముంది.

గంటకు 30 - 40 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశమున్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

ఢిల్లి : బంగాళాఖాతంలో మరో వాయుగుండం ఏర్పడింది. మయన్మార్ - అండమాన్ మధ్య ఇది ఏర్పడినట్లు వాతావరణశాఖ తెలిపింది. రాగల 12 గంటల్లో ఇది తీవ్ర వాయుగుండంగా మారే అవకాశముంది. ప్రస్తుతం అండమాన్‌లోని మాయాబందర్‌కి 580 కి.మీ దూరంలో తూర్పు ఈశాన్యంగా కేంద్రీకృతమై ఉత్తర వాయవ్యంగా బంగ్లాదేశ్ వైపు పయనిస్తోంది. 72 గంటల్లో ఈశాన్య బంగాళాఖాతం - బంగ్లాదేశ్ మధ్య ఇది తీరం దాటే అవకాశముంది. మిగతా..2లో

## తెలంగాణపై ఎల్ నినో ప్రభావం



సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీలు పెరిగిన ఉష్ణోగ్రతలు

నిజామాబాద్, మహబూబ్‌నగర్‌లో 35 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత

రానున్న రెండు రోజుల్లో మరింత పెరగనున్న ఎండలు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే అధికంగా నమోదవుతున్నాయి. ఎల్ నినో ప్రభావం కారణంగా పగటి ఉష్ణోగ్రతలు 3 నుంచి 4 డిగ్రీల మేర ఎక్కువగా రికార్డవుతున్నాయి. ఫలితంగా రాష్ట్ర ప్రజలు అకాల వేడితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిజామాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో గరిష్ఠంగా 35 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇది సాధారణం కంటే 4 డిగ్రీలు అధికం. మిగతా..2లో

## ఆక్వా రైతులకు విద్యుత్ భరోసా.. రూ.55 కోట్లతో సబ్‌స్టేషన్ ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి



- ఆక్వా రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం విద్యుత్ మౌలిక వసతులను బలోపేతం చేస్తోందని ఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు.
- పశ్చిమ గోదావరి జిల్లా గోపవరంలో రూ.55 కోట్లతో నిర్మించిన 220/33 కేవీ సబ్‌స్టేషన్‌ను ఆయన ప్రారంభించారు.

పశ్చిమ గోదావరి: ఆక్వా రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం

# అహర్నిశలు మంగళగిరి ప్రజల గురించే ఆలోచిస్తా

- మంగళగిరి నియోజకవర్గం కుంచనపల్లిలో 'మన ఇల్లుమన
- లోకేశ్ 'కార్యక్రమంలో 372 మందికి శాశ్వత ఆస్తి హక్కుల పట్టాలను లోకేశ్ పంపిణీ చేశారు.
- ఇప్పటికే రెండు విడతల్లో 5,636 మందికి పట్టాలిచ్చామని ఆయన తెలిపారు.



అమరావతి : మంగళగిరి ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు సొంత నిధులు కూడా ఖర్చు చేస్తున్నట్లు మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ప్రజలిచ్చిన మెజార్టీతోనే నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నానని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఇదే మెజార్టీ పునరావృతం కావాలని ఆకాంక్షించారు. మంగళగిరి నియోజకవర్గం కుంచనపల్లిలో మిగతా..2లో

## చిత్తూరు జిల్లాలో మరోసారి ఏనుగుల సంచారం.. అధికారులను అప్రమత్తం చేసిన పవన్ కల్యాణ్



- చిత్తూరులో సంచరిస్తున్న ఏనుగులను అడవిలోకి మళ్లించాలని పవన్ కల్యాణ్ ఆదేశం
- ఆపరేషన్ కోసం ముసలమడుగు నుంచి కుంకీ ఏనుగులను తీసుకురావాలని సూచన
- పంట నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలని స్పష్టం
- మానవ-ఏనుగు ఘర్షణలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం

అమరావతి : చిత్తూరు జిల్లాలోని పలు గ్రామాల్లో సంచరిస్తూ ప్రజలను, రైతులను భయాందోళనలకు గురిచేస్తున్న ఏనుగుల గుంపును

మొదటి పేజి తరువాయి

## బంగాళాఖాతంలో మరో వాయుగుండం - ఏపీకి వర్ష సూచన

వాయుగుండం ప్రభావంతో కోస్తాంధ్ర, రాయలసీమలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశముంది. గంటకు 30 - 40 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశమున్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఇటీవలే బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం ఏర్పడి కళింగపట్నం వద్ద తీరం దాటిన సంగతి తెలిసిందే. దాని ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురిశాయి.

### ఆ జిల్లాలకు రెడ్ అలెర్ట్:

భారీ వర్షాలు, పెనుగాలులతో అలజడి సృష్టించిన తీవ్రవాయుగుండం కళింగపట్నానికి నైరుతి దిశలో అర్ధరాత్రి తీరం దాటినా ప్రభావం మాత్రం కొనసాగుతోంది. తీరం దాటినా కూడా తీవ్ర వాయుగుండంగానే కేంద్రీకృతమైంది. ఉత్తరాంధ్ర–ఒడిశా–ఛత్తీస్‌గఢ్ భూభాగంపై కేంద్రీకృతమై క్రమేపీ బలహీన పడుతోంది. ఈ ప్రభావంతో అల్లూరి, ఏలూరు జిల్లాలకు రెడ్ అలెర్ట్ ప్రకటించారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు. 24 గంటల పాటు భారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉంది. కురుస్తున్న వర్షాలకు ఉత్తరాంధ్ర సహా గోదావరి జిల్లాల్లో ఉన్న నదుల్లోకి భారీగా నీరు చేరే అవకాశం ఉంది. గడిచిన 24 గంటల్లో విశాఖలో భారీగా వర్షపాతం నమోదైంది. బంగాళాఖాతంలో వాయుగుండం ప్రభావంతో విజయనగరం జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తోన్నాయి. పలు చోట్ల వర్షాల ప్రభావంతో రహదారులు నీటమునిగాయి. ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బొబ్బిలిలో వర్షం ఎడతెరిపి లేకుండా కురుస్తోంది. గురువారం ఉదయం నుంచి కుండపోతగా కురిసిన వర్షాలతో పట్టణంలోని పలు రహదారులు జలమయమయ్యాయి. ఇందిరమ్మ కాలనీ నీట మునిగింది. వరద నీరు ఇళ్లలోకి ప్రవేశించడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## ఆక్వా రైతులకు విద్యుత్ భరోసా.. రూ.55 కోట్లతో సబ్‌స్టేషన్ ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి

విద్యుత్ మౌలిక వసతులను బలోపేతం చేస్తోందని ఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా గోపవరంలో రూ.55 కోట్లతో నిర్మించిన 220/33 కేవీ సబ్‌స్టేషన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీ డిప్యూటీ సీఎం రఘురామకృష్ణంరాజు, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఆక్వా రైతులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ అందించేందుకు ఈ సబ్‌స్టేషన్‌ను నిర్మించినట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్‌ను కేవలం రూ.1.50కే సబ్సిడీపై అందిస్తున్నామని చెప్పారు. రాయితీపై విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం రూ.1,200 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. జోన్లతో సంబంధం లేకుండా ఆక్వా రైతులకు విద్యుత్ రాయితీ అందిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా రూ.6 వేల కోట్లతో సబ్‌స్టేషన్ల నిర్మాణం జరుగుతోందని మంత్రి గొట్టిపాటి తెలిపారు. విద్యుత్ డిమాండ్ పెరిగిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా ఉత్పత్తిని పెంచామని చెప్పుకొచ్చారు. పీక్ అవర్స్‌లో అవసరమైతే తక్కువ ధరకే బహిరంగ మార్కెట్ నుంచి విద్యుత్ కొనుగోలు చేస్తున్నామని వివరించారు. ఆక్వా రైతులకు నిరంతర సరఫరా నిలిపివేసే ప్రసక్తే లేదని మంత్రి స్పష్టం చేశారు. ఎల్‌నినో ప్రభావంతో విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరిగిందని, అయినప్పటికీ డిమాండ్‌కు తగినట్లుగా సరఫరా కోసం చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ రంగం వెనుకబడిందని విమర్శించారు. గతంలో ప్రతి ఆరు నెలలకు ఏదో ఒక రూపంలో ఛార్జీలు పెంచారని ఆరోపించారు. తమ ప్రభుత్వం మాత్రం విద్యుత్ ఛార్జీలు పెంచకుండా ట్రూ డౌన్ చేశామని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు.

## తెలంగాణపై ఎల్ నినో ప్రభావం

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 34 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డు కాగా, హైదరాబాద్‌లో సాధారణ ఉష్ణోగ్రత 31.8 డిగ్రీలకు బదులుగా ప్రస్తుతం 34 డిగ్రీలుగా నమోదవుతోంది. ఎల్ నినో ప్రభావం వల్లే వాతావరణంలో ఈ మార్పులు చోటుచేసుకుంటున్నాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. రానున్న రెండు రోజుల్లో ఉష్ణోగ్రతలు మరో 2 డిగ్రీల మేర పెరిగే అవకాశం ఉందని వారు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

## ఆసియా క్రీడల్లో ఈషా సింగ్‌కు వెండి పతకం.. సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు

బంగారు పతకాన్ని కోల్పోయినా ఆమె ప్రదర్శన అద్భుతమని ప్రశంసించారు. ఈషా సింగ్ పోరాట స్ఫూర్తి క్రీడాలోకానికి ఆదర్శమని పేర్కొన్నారు. భవిష్యత్తులో అంతర్జాతీయ వేదికలపై మరెన్నో గొప్ప విజయాలు అందుకొని దేశ ప్రతిష్ఠను, తెలంగాణ కీర్తిని చాటాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఆసియా క్రీడాల్లో (సోమవారం) జరిగిన ఫైనల్ పోరులో టై బ్రేకర్‌లో చైనా షూటర్ జియావో చేతిలో ఈషా సింగ్ ఓడిపోయింది. స్వర్ణం కోసం చివరి వరకు పోరాడిన ఈషా.. టై బ్రేకర్‌లో మాత్రం 2-3 తేడాతో పరాజయం పాలై.. రజత పతకాన్ని సొంతం చేసుకుంది. ఫైనల్లో మొత్తం ఆరు షూటాఫ్‌లను ఈషా సింగ్ ఎదుర్కొంది. ఇందులో నాలుగు సిల్వర్, బ్రాంజ్ కోసం జరిగిన పోరు కాగా.. మరో రెండు షూటాఫ్‌లు స్వర్ణం కోసం జరిగాయి. అయితే ఒక్క షాట్ తేడాతో స్వర్ణాన్ని చేజార్చుకున్న ఈషా సింగ్.. వెండి పతకంతో సరిపెట్టుకుంది.

## అమెరికా-చైనా కొత్త ట్రేడ్ డీల్.. పన్నులు పరస్పరం తగ్గింపు

సడలింపులను ప్రకటించింది. అయితే, అమెరికా నుంచి చైనా అత్యధికంగా దిగుమతి చేసుకునే సోయాబీన్స్‌ని ఈ సుంకాల మినహాయింపు జాబితా నుంచి చైనా మినహాయించింది. చైనా ప్రభుత్వ రంగ సంస్థలు కొనుగోళ్లు పెంచినప్పటికీ, ప్రైవేట్ ప్రాసెసింగ్ సంస్థలు 10శాతం అదనపు పన్నును తట్టుకోవడం కష్టమని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. ధరల పరంగా బ్రెజిల్ మొదలైన ఇతర దేశాలతో పోలిస్తే అమెరికా సోయాబీన్స్ రేటు ఎక్కువగా ఉండటమే దీనికి కారణం. చైనా ఉత్పత్తులకు అమెరికా ఇచ్చిన మినహాయింపులు వాషింగ్టన్ విడుదల చేసిన 77 వస్తువుల జాబితాలో చైనాకు చెందిన పలు గృహోపకరణాలు ఉన్నాయి గృహోపకరణాలు: మైక్రోవేవ్ ఓవెన్లు, కాఫీ మేకర్లు, టోస్టర్లు, ఎలక్ట్రిక్ షేవర్లు ఇతర వస్తువులు: బాణాసంచా, బొమ్మలు, టేబుల్‌వేర్, పరుపులు/బెడ్‌షీట్లు, ప్లే స్కూల్ వస్తువులు, క్రీడా సామగ్రి 'ట్రేడ్ కౌన్సిల్' ఏర్పాటు.. భవిష్యత్ కార్యాచరణ అదనపు ద్వైపాక్షిక మండలి: వాణిజ్య సంబంధాలను పునరుద్ధరించడానికి ఇరుదేశాలు ఒక ప్రత్యేక'ట్రేడ్ కౌన్సిల్ (ఎతీఖువ జశీబఅఎఱశ్రీ)' ఏర్పాటుకు అంగీకరించాయి. 30 బిలియన్ డాలర్ల లక్ష్యం: ద్వైపాక్షికంగా వి30 బిలియన్ల విలువైన వ్యాపారాన్ని క్రమబద్ధీకరించి నిలకడైన ఆర్థిక సంబంధాలను కొనసాగించడమే ఈ కౌన్సిల్ మొదటి బాధ్యత. వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు లక్ష్యాలు: సిసిపి ప్రభుత్వ రంగ సంస్థలైన ని౨అశీస్త్రతీఖుఱఅ, జూఖీజూ ఇప్పటికే 12 మిలియన్ మెట్రిక్ టన్నుల అమెరికన్ సోయాబీన్స్‌ను కొనుగోలు చేశాయి. ఇది అమెరికా ఆశిస్తున్న వార్షిక 25 మిలియన్ టన్నుల లక్ష్యంలో దాదాపు సగం.

### శిఖరాగ్ర సమావేశం ఫలితాలు

వాషింగ్టన్‌లో యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మధ్య జరిగిన దౌత్య భేటీ తర్వాత ఈ నిర్ణయాలు వెలువడ్డాయి. టారిఫ్ సడలింపులతో పాటు పరిజ్ఞాన భద్రత, ఇరుదేశాల మధ్య విమాన సర్వీసుల పెంపు తదితర అంశాలు ఉన్నాయి.

## భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు



ఎంసీఎక్స్ ట్రేడింగ్‌లో బంగారం 10 గ్రాములకు రూ.3,214 తగ్గగా, వెండి కేజీకి రూ.6,661 క్షీణించింది. అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో బ్రెంట్ క్రూడాయిల్ ధర బ్యారెల్‌కు వి108 దాటడం వల్ల మార్కెట్‌లో మళ్లీ ద్రవ్యోల్బణ భయాలు మొదలయ్యాయి. మరోవైపు, చమురు ధరల పెరుగుదలతో ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి 'యుఎస్ ఫెడరల్ రిజర్వ్' అక్టోబర్ సమావేశంలో వడ్డీ రేట్లను మరో 25 బేసిస్ పాయింట్లు పెంచవచ్చనే ఊహాగానాలు పెరిగాయి. వడ్డీ రాబడి ఇవ్వని బంగారం, వెండిపై ఇది తీవ్ర ప్రభావం చూపింది. అమెరికా 10 ఏళ్ల బాండ్ ఈల్డ్‌లు, 30 ఏళ్ల బాండ్ ఈల్డ్‌లు భారీగా పెరిగాయి. బాండ్ల ద్వారా ఎక్కువ రాబడి వస్తుండటంతో ఇన్వెస్టర్లు గోల్డ్ నుంచి బాండ్ల వైపు పెట్టుబడులను తరలిస్తున్నారు.

### బలపడిన డాలర్ ఇండెక్స్

వడ్డీ రేట్లు పెరుగుతాయన్న అంచనాలతో యూఎస్ డాలర్ ఇండెక్స్ రెండు నెలల గరిష్ఠానికి చేరుకుంది. డాలర్ బలపడితే ఇతర కరెన్సీల రూపంలో బంగారం కొనుగోలు చేయడం ప్రియంగా మారుతుంది, దీనివల్ల డిమాండ్ తగ్గి ధరలు పడిపోతాయి. సాధారణంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ఉన్నప్పుడు సురక్షితమైన పెట్టుబడిగా బంగారానికి డిమాండ్ పెరుగుతుంది. కానీ ఈసారి చమురు ధరల పెంపు వల్ల ఫెడ్ వడ్డీ రేట్లు మళ్లీ పెరిగే అవకాశం ఉండటంతో, బాండ్ ఈల్డ్‌లు, డాలర్ ఇండెక్స్ బలంగా మారి బంగారం, వెండి ధరలను కిందకు లాగుతున్నాయి. ముందస్తుగా ఈ వారం రాబోయే యూఎస్ ఉద్యోగాలు, ద్రవ్యోల్బణ డేటా ఆధారంగా బంగారం తదుపరి దిశ నిర్ధారణ కానుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# అహర్నిశలు మంగళగిరి ప్రజల గురించే ఆలోచిస్తా

మొదటి పేజి తరువాయి

'మన ఇల్లుమన లోకేశ్' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా లోకేశ్ 372 మందికి ఉచితంగా శాశ్వత ఆస్తి హక్కుల పట్టాలను పంపిణీ చేశారు. తాను 53 వేల మెజార్టీ అడిగితే 93 వేల ఓట్ల మెజార్టీ ఇచ్చారని లోకేశ్ పేర్కొన్నారు. అహర్నిశలు మంగళగిరి ప్రజల గురించే ఆలోచిస్తానని చెప్పారు. నియోజకవర్గంలో పట్టాల సమస్యను పరిష్కరిస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఇప్పటికే రెండు విడతల్లో 5636 మందికి పట్టాలిచ్చామని, రూ.2 వేల కోట్ల విలువైన భూములకు ఆస్తి హక్కులు కల్పించామని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తాం : మంగళగిరి నియోజకవర్గంలో 80 శాతం పట్టాల సమస్య పరిష్కారమైందని లోకేశ్ వివరించారు. కేంద్ర పరిధిలోని భూముల సమస్యలపై కూడా సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. 2029



నాటికి అర్హులందరికీ పట్టాలు అందిస్తామని స్పష్టం చేశారు. మంగళగిరిలో పునాది వేసిన ఈ కార్యక్రమాన్ని విశాఖ, విజయవాడతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్నట్లు వివరించారు. త్వరలో విజయవాడలో 24 వేల ఇంటి పట్టాలు అందిస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పట్టుదల, నిబద్ధతో పని చేస్తున్నామని లోకేశ్ చెప్పారు . మంగళగిరిలో త్వరలో 100 పడకల ఆసుపత్రిని అందుబాటులోకి తెస్తామన్నారు. 2029లోపు నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ గ్యాస్, తాగునీరు, భూగర్భ డ్రైనేజీ కనెక్షన్ ఇస్తామని హామీ ఇచ్చారు. దేశంలోనే ఏ పాఠశాల లేని విధంగా నిడమర్రు స్కూల్‌ను తీర్చిదిద్దామని గుర్తు చేశారు. ఈ స్కూల్ తరహాలో మిగతా పాఠశాలలను తీర్చిదిద్దుతామని లోకేశ్ వెల్లడించారు. నేను 53 వేల మెజార్టీ అడిగితే 93 వేల ఓట్ల మెజార్టీ ఇచ్చారు. అహర్నిశలు మంగళగిరి ప్రజల గురించే ఆలోచిస్తా. పట్టాల సమస్యను పరిష్కరిస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చాను. ప్రజా సమస్యల పరిష్కారానికి పట్టుదల, నిబద్ధతో పని చేస్తున్నాం. మంగళగిరిలో త్వరలో 100 పడకల ఆసుపత్రిని అందుబాటులోకి తెస్తాం. 2029లోపు మంగళగిరిలో గ్యాస్, తాగునీరు, భూగర్భ డ్రైనేజీ కనెక్షన్ ఇస్తాం.

# చిత్తూరు జిల్లాలో మరోసారి ఏనుగుల సంచారం.. అధికారులను అప్రమత్తం చేసిన పవన్ కల్యాణ్

మొదటి పేజి తరువాయి

వెంటనే అడవిలోకి సురక్షితంగా మళ్లించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ఇందుకోసం ముసలమడుగు శిబిరం నుంచి కుంకీ ఏనుగులను రంగంలోకి దించాలని స్పష్టమైన సూచనలు జారీ చేశారు. సోమవారం పడిపుట్లబైలు సమీపంలో ఏనుగుల సంచారంపై అటవీ శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. గత 15 రోజులుగా 11 ఏనుగులతో కూడిన గుంపు, దాని నుంచి విడిపోయిన మరో రెండు ఏనుగులు పడిపుట్లబైలు పంచాయతీ పరిధిలోని పుండ్లవల్లపల్లి, నడింపల్లి, కొండకిందపల్లి గ్రామాల్లో సంచరిస్తున్నాయని అధికారులు ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ఈ ఏనుగులు వ్యవసాయ పంటలకు తీవ్ర నష్టం కలిగిస్తుండటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, ఒక ఏనుగుల గుంపు రహదారి దాటి మంగళంపేట బీట్‌లోకి ప్రవేశించగా, మరో రెండు ఏనుగులు చిత్తూరు వైపు కదులుతున్నాయని అధికారులు పేర్కొన్నారు. ఈ ఏనుగుల సంచారం వల్ల పాకాల, పులిచెర్ల, చంద్రగిరి మండలాల ప్రజలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ స్పందిస్తూ, ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, మానవ-ఏనుగు ఘర్షణలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. "ఏనుగుల కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. అటవీ, పోలీసు, రెవెన్యూ, విద్యుత్ శాఖలు, హనుమాన్ బృందాలు సమన్వయంతో పనిచేయాలి. క్షేత్రస్థాయి బృందాలు నిరంతరం నిఘా ఉంచి, ప్రమాదం పొంచి ఉన్న గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలి" అని ఆయన స్పష్టం చేశారు. ఏనుగుల వల్ల పంట నష్టపోయిన రైతులకు తక్షణం పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి హాని కలగకుండా చూసుకుంటూనే,



ఏనుగులను సురక్షితంగా తిరిగి అటవీ ప్రాంతంలోకి మళ్లించే ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. వన్యప్రాణుల సంరక్షణతో పాటు ప్రజల భద్రత, పంటల పరిరక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఉద్ఘాటించారు.

# బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు పేరుతో పేదల భూములు కొల్లగొడితే ఊరుకునేది లేదు

మొదటి పేజి తరువాయి

బహదూర్ గూడ సమస్య కేసీఆర్ దృష్టికి వచ్చి ఉంటే వెంటనే పరిష్కారం చేసే వారన్న ఆయన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ఒక్కసారి బహదూర్ గూడ సమస్యను తమ దృష్టికి తీసుకురాలేదని చెప్పారు. నాడు ఎమ్మెల్యేకు పూర్తి పెత్తనం ఇవ్వడంతో సమస్య వేరే వాళ్ల దృష్టికి రాలేదని పేర్కొన్నారు.

### పేదలపై మాత్రమే ప్రతాపం

పట్టాలు ఇప్పించకపోతే రాళ్లతో కొట్టాలని ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ అన్నారని, ఎమ్మెల్యేలు పార్టీ మారితే రాళ్లతో కొట్టాలని రేవంత్ రెడ్డి అన్నారని.. ఇప్పుడు ఎవరిని కొట్టాలని కేటీఆర్ నిలదీశారు. మంచి పనులు చేస్తే రేవంత్ రెడ్డి పాట పెట్టుకుంటారని, మూడేళ్లు అయినా ట్యాంక్ బండ్ వద్ద కేసీఆర్ పాటలు మార్మోగుతున్నాయన్న కేటీఆర్ , పైసలు ఇస్తే పాటలు పెట్టుకుంటారా అని ప్రశ్నించారు. సీఎం, హైడ్రాకు పెద్దల భూములు, ఇండ్లు కనిపించవని, పేదలపై మాత్రమే ప్రతాపం చూపుతారని ఆరోపించారు. కేవీ ఆర్, బలరాం నాయక్, వివేక్ భూములు కనిపించడం లేదా అని అడిగారు.

### సుప్రీంకోర్టుకు వెళ్తాం

ఫార్మాసిటీ భూములు వెనక్కు ఇస్తామన్న కాంగ్రెస్ మోసం చేసిందని, ఫ్యూచర్ సిటీలో ఎవరైనా పెట్టుబడులు పెడితే నష్టపోతారని జాగ్రత్త అని కేటీఆర్ మరోమారు వ్యాఖ్యానించారు. ఏడాదిన్నర తర్వాత కేసీఆర్ ముఖ్యమంత్రిగా అవుతారని, ఎమ్మెల్యేగా కార్తిక్ రెడ్డి చేతుల



మీదుగా బహదూర్ గూడ రైతులకు పట్టాలు ఇప్పిస్తామని ధీమా వ్యక్తం చేశారు. బహదూర్ గూడ భూములపై కార్తిక్ రెడ్డి ఇప్పటికే హైకోర్టుకు వెళ్లారని, అవసరమైతే బీఆర్ఎస్ పార్టీ తరపున సుప్రీంకోర్టుకు వెళ్తామని కేటీఆర్ భరోసా ఇచ్చారు. "420 హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. రైతులకు పట్టాలు ఇస్తామని చెప్పి.. ఇప్పుడు భూములు తీసుకుంటున్నారు. బహదూర్‌గూడ రైతుల సమస్య గతంలో కేసీఆర్ దృష్టికి తెచ్చి ఉంటే 10 నిమిషాల్లో పరిష్కరించేవారు. బహదూర్‌గూడ భూములు ప్రభుత్వానివి అయితే పోలీసుల పహారా ఎందుకు?. ఇందిరమ్మ రాజ్యం అంటే పెద్దల భూములు ముట్టకుండా పేదల భూములు తీసుకోవటమా?. బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు పేరుతో పేదల భూములు కొల్లగొడితే ఊరుకునేది లేదు. ఈ పేదల తరపున పోరాడేందుకు బీఆర్ఎస్ ఉంది. భూములు కొనటం అమ్మడమే రేవంత్ రెడ్డికి తెలిసిన ఏకైక విద్య. ఫార్మాసిటీకి సేకరించిన భూములను రైతులకు తిరిగి ఇస్తామని గతంలో అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఫార్మాసిటీ భూములు తిరిగి ఎందుకు ఇవ్వలేదు?" - కేటీఆర్, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు

### ఎయిర్ పోర్ట్ మెట్రో ఎందుకు రద్దు చేశారు

బహదూర్ గూడ రైతులకు న్యాయం చేయాలని ఇంద్రారెడ్డి హయాం నుంచి ప్రయత్నం చేస్తూ వారికి అండగా ఉంటున్నామన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, దేగల నుంచి పిల్లలను కాపాడుకుంటున్నట్లు రైతులను కాపాడుకోవాల్సిన పరిస్థితి ఉందని వ్యాఖ్యానించారు. దీనిపై గతంలోనే కేసీఆర్ తో మాట్లాడి ఉంటే సమస్య ఎప్పుడో పరిష్కారమయ్యేదని, తిమ్మాపూర్ లో అదే తరహాలో రైతుల సమస్యను వారం రోజుల్లో పరిష్కరించారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారన్న సబిత అక్కడ తమకు గజం భూమి ఉందా? చూపుతారా? అని ప్రశ్నించారు. బుల్లెట్ ట్రైన్ గురించి మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి నాడు కేసీఆర్ హయాంలో మంజూరు చేసిన ఎయిర్ పోర్ట్ మెట్రో ఎందుకు రద్దు చేశారని నిలదీశారు. కేసీఆర్ వచ్చిన తర్వాత బహదూర్ గూడ రైతులకు ఖచ్చితంగా న్యాయం చేస్తామని తెలిపారు. ఉన్న రోడ్లు పనికి రావని శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి కొడంగల్ కు సీఎం నేరుగా వెళ్లేందుకు రోడ్డు కోసం వెయ్యి ఎకరాలు కావాలా అని ఆక్షేపించారు. బుల్లెట్ ట్రైన్ కోసం అవసరం ఉన్నంత భూమి మాత్రమే తీసుకోవాలని సూచించారు. పట్టా భూములు తీసుకుంటే చట్ట ప్రకారం పరిహారం ఇవ్వాలని, కానీ 200 - 300 గజాలు అంటే ఊరుకునేది లేదని సబిత ఇంద్రారెడ్డి హెచ్చరించారు.

# కవిత గోల్ అదేనా? అందుకే ఎన్నికల బరిలోకి దిగుతున్నారా?

మొదటి పేజి తరువాయి

రక్షణ సేన అభ్యర్థులు బరిలో ఉంటారని కవిత ప్రకటించారు. దీంతో ఎవరి ఓట్లకు గండి కొట్టనున్నారన్న హాట్ టాపిక్ ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో నడుస్తుంది. కల్వకుంట్ల కవిత తన సరికొత్త రాజకీయ ప్రయాణంలో 'సామాజిక తెలంగాణ' సాధించడమే తన ప్రధాన లక్ష్యం అని ప్రకటించారు. బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత, ఆమె తెలంగాణ రక్షణ పేరుతో సరికొత్త రాజకీయ పార్టీని స్థాపించారు. ఈ నినాదంతోనే...తెలంగాణ ఉద్యమ సమయంలో ఆశించిన ఆశయాలు నెరవేరలేదని, భౌగోళిక తెలంగాణ సిద్ధించినప్పటికీ సామాజిక తెలంగాణ ఇంకా సాకారం కాలేదని ఆమె పేర్కొన్నారు.ఆమె తన కొత్త పార్టీ ద్వారా ఎన్నికల్లో పోటీ చేసి ఏమి చేయాలనుకుంటున్నారనే దానికి సంబంధించిన ముఖ్యమైన ఐదు గ్యారెంటీలు కూడా ప్రకటించారు. ప్రైవేట్ స్కూళ్లలో సైతం నాణ్యమైన, ఉచిత విద్యను అందించడం. దీర్ఘకాలిక వ్యాధులతో సహా అన్ని రకాల రోగాలకు పూర్తి ఉచిత వైద్య సౌకర్యాలు కల్పించడం. యువతలో స్వయం ఉపాధి, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి స్టార్టప్‌లకు తగిన నిధులు అందించడం. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో రైతులకు ప్రత్యేక సహాయక డెస్క్‌లను ఏర్పాటు చేసి, 'రైతే రాజు' అనే నినాదాన్ని నిజం చేయడం.వెనుకబడిన తరగతులకు, మహిళలకు, యువతకు రాజకీయంగా, సామాజికంగా సమాన అవకాశాలు కల్పించడం వంటి నినాదాలతో ఎన్నికలకు కవిత పార్టీ వెళ్లనుంది. ఎన్నికల్లో పోటీ వెనుక ఉద్దేశ్యమిదే...ఆమె నాయకత్వంలోని పార్టీ రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు, స్థానిక సంస్థలు, ఉప ఎన్నికలతో పాటు 2029 సార్వత్రిక ఎన్నికల్లోనూ పూర్తిస్థాయిలో పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 4 లక్షల ఉద్యోగాలను సృష్టించడం తమ లక్ష్యమని ప్రకటించారు గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు మరియు ఖైరతాబాద్ ఉప ఎన్నికల వంటి స్థానిక పోరులో అభ్యర్థులను నిలబెట్టడం ద్వారా ప్రజాక్షేత్రంలో తమ పట్టును బలోపేతం చేసుకోవాలని భావిస్తున్నారు.రాష్ట్ర హక్కుల పోరాటం: కేంద్ర-రాష్ట్ర సంబంధాల్లో రాష్ట్రాలకు సమాన అధికారాలు ఉండాలని, ప్రజాస్వామ్య ఫ్రంట్‌గా ఏర్పడి ప్రజల నిజమైన ఆకాంక్షల కోసం పోరాడాలని కవిత లక్ష్యంగా పెట్టుకున్నారు. తమ అభ్యర్థులు



ఖచ్చితంగా బరిలో ఉంటారని, అయితే ఎన్నికల్లో గెలుపోటములను పక్కన పెట్టి బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలకు వ్యతిరేకంగా తాను ప్రచారంలో పాల్గొంటానని చెప్పారు. మరొకవైపు తన కుటుంబ ఆస్తుల వివరాలను ప్రతి ఏడాది ప్రకటించాలని కవిత నిర్ణయించుకోవడం మరొక విశేషం. మొత్తం మీద ఎవరి ఓట్లకు కవిత గండి కొడతారన్నది రానున్న కాలంలో తేలనుంది.

# విద్యార్థులకు ఊరట- ఆరో తరగతికి త్రిభాషా విధానం నుంచి మినహాయింపు

మొదటి పేజి తరువాయి

ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జాయ్‌మల్య బాగ్చి, జస్టిస్ వి.మోహనాలతో కూడిన ధర్మాసనం ఆ వ్యవహారాన్ని విచారించింది.

### ఏమిటీ త్రిభాషా విధానం?

జాతీయ విద్యా విధానం 2020, జాతీయ పాఠ్యప్రణాళిక ఫ్రేమ్‌వర్క్ 2023కు అనుగుణంగా సీబీఎస్‌ఈ తన భాషా విధానంలో మార్పులు చేసింది. దీని ప్రకారం విద్యార్థులు మూడు భాషలను చదవాలి. అందులో కనీసం రెండు భారతీయ భాషలు ఉండాలి. హిందీ, సంస్కృతం, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, మరాఠీ, బంగాలీ, పంజాబీ, గుజరాతీ, ఒడియా, అస్సామీ వంటి భాషలను భారతీయ భాషలుగా సీబీఎస్‌ఈ పేర్కొంది. ఇంగ్లీష్, ఫ్రెంచ్, జర్మన్, అరబిక్, స్పానిష్ వంటి వాటిని ఇతర భాషలుగా వర్గీకరించింది. అయితే ఆ విధానాన్ని అమలు చేసే సమయంలో ఇప్పటికే కొన్ని తరగతుల్లో చదువుతున్న విద్యార్థుల భాషా ఎంపికల్లో మార్పులు చేయాల్సి రావడం సమస్యగా మారింది. దీనిపైనే కొన్ని పాఠశాలలు, విద్యార్థుల తరఫున పిటిషన్లు దాఖలయ్యాయి.

### మధ్యలో భాష మార్చడం ఎలా?

విద్యార్థులు ఇప్పటికే ఒక భాషను ఎంచుకుని కొన్ని సంవత్సరాలు చదివిన తర్వాత కొత్త విధానం ప్రకారం మరో భాషను తీసుకోవాల్సి రావడం ఇబ్బందులకు దారితీస్తుందని పిటిషనర్లు కోర్టుకు తెలిపారు. ఉదాహరణకు ఢిల్లీలోని ఒక పాఠశాలలో కొంతమంది విద్యార్థులు నాలుగో తరగతి నుంచి స్పానిష్ చదువుతున్నారని పిటిషనర్ల తరఫు న్యాయవాది కోర్టుకు వివరించారు. కొత్త విధానం కారణంగా వారిని సంస్కృతం చదవాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. దీంతో విద్యార్థులు ఇప్పటికే ఎంచుకున్న భాషను మధ్యలో మార్చాల్సి వస్తే



వారి చదువుపై ప్రభావం పడుతుందా? పాఠశాలలకు అవసరమైన ఉపాధ్యాయులు, పుస్తకాలు, ఇతర వనరులు అందుబాటులో ఉన్నాయా? అనే అంశాలపై సుప్రీంకోర్టు ప్రశ్నలు లేవనెత్తింది.

### కేంద్రం ఏం చెప్పింది?

ప్రస్తుత ఆరో తరగతి విద్యార్థులకు కూడా మినహాయింపు ఇవ్వడానికి కేంద్రం తొలుత ఆసక్తి చూపలేదు. ఈ విద్యా సంవత్సరం నుంచే కొత్త భాషా విధానాన్ని అమలు చేయవచ్చని కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. దేశవ్యాప్తంగా సీబీఎస్‌ఈకి అనుబంధంగా ఉన్న దాదాపు 28 వేల పాఠశాలల్లో 99 శాతం వరకు మూడో భాష విధానాన్ని అమలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకున్నాయని కేంద్రం తెలిపింది. కేవలం 1.2 శాతం పాఠశాలల్లోనే అమలుకు సంబంధించిన ఇబ్బందులు ఉన్నాయని పేర్కొంది. పుస్తకాలు, ఇతర విద్యా సామగ్రి కూడా అందుబాటులో ఉన్నాయని వివరించింది. అయితే ప్రస్తుత ఆరో తరగతి విద్యార్థులకు కొంత సమయం ఇవ్వవచ్చని జస్టిస్ జాయ్‌మల్య బాగ్చి సూచించారు. పాఠశాలలకు అవసరమైన ఉపాధ్యాయులు, పుస్తకాలు, భాషా బోధనకు సంబంధించిన ఇతర వనరులను సిద్ధం చేసుకునేందుకు మరింత సమయం లభిస్తుందని చెప్పారు. 2027 నుంచి పూర్తిస్థాయిలో విధానాన్ని అమలు చేయవచ్చని సూచించారు. కొత్త విధానం అమలులో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పాఠశాలలను నేరుగా సంప్రదించాలని సుప్రీంకోర్టు కేంద్రానికి సూచించింది. ఇందుకోసం బాధ్యతాయుతమైన సీనియర్ అధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేయాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ సూచించారు. పిటిషన్లు వేసిన పాఠశాలలతోనూ మాట్లాడి, వాస్తవంగా ఎలాంటి సమస్యలు ఎదురవుతున్నాయో తెలుసుకోవాలని చెప్పారు. దీనివల్ల భాషా విధానం అమలులో ఉన్న ఇబ్బందులపై స్పష్టత వస్తుందని ధర్మాసనం అభిప్రాయపడింది. చివరకు ఏడో, ఎనిమిది, తొమ్మిదో తరగతి విద్యార్థులకు ఇచ్చిన మినహాయింపునే ప్రస్తుత ఆరో తరగతి విద్యార్థులకు కూడా ఇవ్వాలని ధర్మాసనం సూచించింది. ఆ వ్యవహారంపై విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది.

## వ్యసనాలకు దూరంగా ఉండాలి..
# ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించాలి
### శివరాంపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్' కార్యక్రమం




శివరాంపల్లి / నేటి దిక్సూచి : యువత వ్యసనాలకు దూరంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన సమాజంతో పాటు అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించగలమని డిస్ట్రిక్ట్ ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డా. షీబా నాయక్ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. స్వర్ణకుమారి ఆదేశాల మేరకు శివరాంపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించిన 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ సంకల్ప్ అభియాన్' కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. విద్యార్థి దశలోనే మాదకద్రవ్యాలు, పొగాకు, ఇతర వ్యసనాలకు దూరంగా ఉండాలని డా. షీబా నాయక్ సూచించారు. వ్యసనాలు యువత ఆరోగ్యాన్ని దెబ్బతీయడంతో పాటు వారి విద్య, భవిష్యత్తు, కుటుంబ జీవితంపై ప్రతికూల ప్రభావం చూపుతాయని వివరించారు. విద్యార్థులు తమతో పాటు స్నేహితులు, కుటుంబ సభ్యులకు కూడా వ్యసనాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా ఫ్లెక్సీలు, ఆడియో సందేశాల ద్వారా విద్యార్థులకు వ్యసనాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో వ్యసనాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించి, అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ భూక్యా నాయక్, పీహెచ్‌సీ వైద్యాధికారి డా. నిఖిల్, ఆర్‌బీఎస్‌కే సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తొర్రూర్‌లో భారీ షెడ్ నిర్మాణం!
### అనుమతులు ఉన్నాయా..? అధికారుల పర్యవేక్షణ ఏది?
### టౌన్ ప్లానింగ్ తీరుపై స్థానికుల ఆగ్రహం



తుర్కయంజాల్ / నేటి దిక్సూచి : ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని తొర్రూర్ డివిజన్ బ్రాహ్మణపల్లి వెళ్లే మార్గంలో కె.బి. పాఠశాల ఎదురుగా జిహెచ్ఎంసి అనుమతి లేకుండా భారీ షెడ్ నిర్మాణం నిర్మిస్తున్నారు. నిర్మాణానికి సంబంధించి జీహెచ్ఎంసీ అనుమతులు ఉన్నాయా? నిబంధనల ప్రకారం నిర్మాణం జరుగుతోందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆదిభట్ల సర్కిల్ పరిధిలో షెడ్లు, వాణిజ్య నిర్మాణాలు పెరుగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కొన్నిచోట్ల నివాస నిర్మాణాలకు అనుమతులు తీసుకుని వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. భారీ నిర్మాణాలు జరుగుతున్న ప్రాంతాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి అనుమతులను పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. తాజా షెడ్ నిర్మాణంపై జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి అనుమతులు ఉన్నాయా? నిబంధనలు పాటిస్తున్నారా? అన్నది స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది. నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే సంబంధిత నిర్మాణదారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు

# రిటెన్షన్ లిస్ట్- ముంబయితోనే హర్మన్?, ఆర్సీబీలోనే స్మృతి మంధాన

2027 రిటెన్షన్ లిస్ట్ విడుదల- కెప్టెన్లను తమవద్దే ఉంచుకున్న ముంబయి, ఆర్సీబీ, దిల్లీ- ఫుల్ లిస్ట్ ఇదేమహిళల ప్రీమియర్ లీగ్ 2027 సీజన్ కోసం రిటెన్షన్ విండో ముగిసింది. అయితే లీగ్?లోని అన్ని ఫ్రాంచైజీలు కూడా తాము రిటైన్ చేసుకున్న ప్లేయర్ల లిస్ట్?తోపాటు రిలీజ్ చేయనున్న క్రీడాకారిణుల జాబితాను ప్రకటించాయి. తమ జట్ల జర్నీలో కీలక పాత్ర పోషిస్తున్న పలువురు ప్లేయర్లను తమవద్దే ఉంచుకొని, మిగిలిన వాళ్లను వేలంలోకి రిలీజ్ చేశారు. ఇందులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీ తమ కెప్టెన్? స్మృతి మంధానను, ముంబయి తమ సారథి హర్మన్?ను అట్టిపెట్టుకున్నాయి. మరి ఏయే ఫ్రాంచైజీ ఎవరెవరిని జట్టులో కొనసాగించింది? ఎవరిని రిలీజ్ చేసింది? ఈ కంప్లీట్ లిస్ట్ మీ కోసం!

### రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు

రిటైన్ ప్లేయర్లు : స్మృతి మంధాన (కెప్టెన్), రిచా ఘోష్, ఎల్లీస్ పెర్రీ, శ్రేయాంక పాటిల్, జార్జియా వోల్, నాడిన్ డి క్లర్క్, రాధా యాదవ్, లారెన్ బెల్, ప్రేమ రావత్, అరుంధతి రెడ్డి, పూజా వస్త్రాకర్, ప్రత్యూష కుమార్.

రిలీజ్ ప్లేయర్స్ : గ్రేస్ హారిస్, లిన్సీ స్మిత్, గౌతమి నాయక్, దయాళన్ హేమలత

ముంబయి ఇండియన్స్

రిటైన్డ్ : అమంజోత్ కౌర్, అమేలియా కెర్, హర్మన్‌ప్రీత్ కౌర్, హేలీ మాథ్యూస్, నట్ స్కీవర్, నికోలా కారీ, రహిలా ఫిర్దౌస్, ఎస్ సజన, సంస్కృతి గుప్తా, షబ్నిమ్ ఇస్మాయిల్, వైష్ణవి శర్మ.

రిలీజ్ : జి కమలిని, మిల్లీ ఇల్లింగ్‌వర్త్, నల్లా రెడ్డి, పూనమ్ ఖేమ్నార్, సైకా ఇషాక్, త్రివేణి వశిష్ట

### దిల్లీ క్యాపిటల్స్

రిటైన్ ప్లేయర్లు : అన్నాబెల్ సదర్లాండ్, చినెల్లె హెన్రీ, డీయా యాదవ్, జెమిమా రోడ్రిగ్స్, లారా వోల్వార్ట్, లూసీ హామిల్టన్, మమతా మడివాలా, మారిజానే కాప్, మిన్ను మణి, నందిని శర్మ, నికి ప్రసాద్, షఫాలీ వర్మ, శ్రీ చరణి.

రిలీజ్ : లిజెల్ లీ, అలనా కింగ్, తానియా భాటియా, స్నేహ రానా, ప్రగతి సింగ్, ఎడ్ల సృజన

### యూపీ వారియర్స్

రిటైన్డ్ : దీప్తి శర్మ, హర్లీన్ డియోల్, క్రాంతి గౌడ్, మెగ్ లానింగ్, ఫోబ్ లిచ్‌ఫీల్డ్, ప్రతీకా రావల్, శిఖా పాండే, షిప్రా గిరి, సిమ్రాన్ షేక్, సోఫీ ఎక్లెస్టోన్, తారా నోరిస్.

రిలీజ్ : కిరణ్ నవ్‌గిరే, క్లో ట్రయాన్, అమీ జోన్స్, డియాండ్రా డాటిన్, ఆశా శోభన, శ్వేతా సెహ్రావత్

### గుజరాత్ జెయింట్స్

రిటైన్ ప్లేయర్లు : అనుష్క శర్మ, ఆష్లీ గార్డనర్, బెత్ మూనీ, భారతీ ఫుల్‌మాలి, జార్జియా వేర్‌హామ్, హ్యాపీ కుమారి, జింతిమణి కలితా, కనికా అహుజా, కష్వీ గౌతమ్, కిమ్ గార్త్, రాజేశ్వరి గయాక్‌వాడ్, రేణుకా సింగ్, సోఫీ డివైన్, తనూజా కన్వెర్, యాస్తికా కన్వెర్.

# ఒక్క సెంచరీతో 10 రికార్డులు 'కింగ్ కోహ్లీ' అందుకున్న ఘనతలివే!
### తిరువనంతపురం వన్డేలో విరాట్ అద్భుతమైన సెంచరీ – సూపర్ సెంచరీ ఇన్నింగ్స్?తో కింగ్ ఖాతాలో 10 విశేషమైన రికార్డులు

తిరువనంతపురం వేదికగా వెస్టిండీస్?తో జరిగిన మ్యాచ్?లో భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సాధించిన సూపర్ సెంచరీనే ఇప్పుడు క్రీడావర్గాల్లో హాట్?టాపిక్?గా ఉంది. ఈ మ్యాచ్?లో తన శైలికి భిన్నంగా సిక్స్?లతో ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డాడు. 297 పరుగుల ఛేదనలో 88 బంతుల్లోనే అజేయంగా 139 రన్స్ చేసి అదరగొట్టాడు. స్ట్రైక్ రేట్ 150ం ఉండడం మరో విశేషం. ఈ క్రమంలోనే ఈ ఒక్క ఇన్నింగ్స్?తో విరాట్ 10 రికార్డులను నెలకొల్పాడు. మరి అవేంటంటే?

### 10వ సెంచరీ

వెస్టిండీస్?పై వన్డేల్లో కోహ్లీకి ఇది 10వ శతకం. శ్రీలంక తర్వాత ఈ ఫార్మాట్‌లో అతడు అత్యధికి సెంచరీలు బాదింది విండీస్?పైనే. శ్రీలంకపై కోహ్లీ తన 10వ వన్డే సెంచరీని కూడా ఇదే మైదానంలో సాధించడం విశేషం. ఒక ప్రత్యర్థి జట్టుపై అత్యధిక వన్డే సెంచరీలు సాధించిన రికార్డు అతని పేరిటే ఉంది.

### మూడో అత్యంత వేగవంతమైన శతకం

ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ 74 బంతుల్లో సెంచరీ సాధించాడు. వన్డే క్రికెట్‌లో ఇది అతడికి మూడో అత్యంత వేగవంతమైన సెంచరీ. గతంలో, కోహ్లీ ఆస్ట్రేలియాపై 52, 61 బంతుల్లో వన్డే సెంచరీలు సాధించాడు.

### కెరీర్?లో తొలిసారి

కెరీర్‌లో మొదటిసారిగా విరాట్ కోహ్లీ సింగిల్ వన్డే మ్యాచ్‌లో 9 సిక్సర్లు బాదాడు. అంతకుముందు 2016లో ఇదే మైదానంలో శ్రీలంకతో జరిగిన వన్డేలో 8 సిక్సర్లు కొట్టాడు.

### 7వేల పరుగులు

సొంత గడ్డపై జరిగిన వన్డేల్లో 7,000 పరుగులు పూర్తి చేసిన ప్రపంచంలోనే మొదటి బ్యాటర్?గా కోహ్లీ రికార్డు కొట్టాడు. సొంత గడ్డపై వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో సచిన్ తెందుల్కర్ తర్వాత విరాట్ రెండో స్థానంలో ఉన్నాడు. సచిన్ తన 23 ఏళ్ల కెరీర్‌లో భారత్ తరపున 164 వన్డేలు ఆడి, 6,976 పరుగులు చేశాడు.

### లిస్ట్?లో రికార్డులు

లిస్ట్-ఎ (వాఇర్ ాా) క్రికెట్‌లో అత్యధిక సెంచరీల విషయంలో విరాట్ కోహ్లీ ఇప్పుడు సచిన్ తెందుల్కర్ రికార్డును సమం చేశాడు. సచిన్ లిస్ట్-ఎ క్రికెట్‌లో 60 సెంచరీలు సాధించాడు. సచిన్, కోహ్లీ తర్వాత ఇంగ్లాండ్‌కు చెందిన గ్రాహం గూచ్ (44 సెంచరీలు) మూడో స్థానంలో ఉన్నాడు.

# అదరగొట్టిన యశ్వీర్ సింగ్, రోహిత్ యాదవ
# జావెలిన్ త్రోలో భారత్?కు రెండు మెడల్స్




ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్లు సత్తా చాటుతున్నారు. ఇప్పటిదాకా పలు ఈవెంట్లలో మన క్రీడాకారులు మొత్తం 37 పతకాలు సాధించారు. ఇందులో నాలుగు గోల్డ్ మెడల్స్ ఉండగా, 16 సిల్వర్ పతకాలు ఉన్నాయి. మరో 17 కాంస్యాలు అందుకున్నారు. ఇక ఇవాళ కూడా భారత్ అథ్లెట్లు పలు ఈవెంట్లలో బరిలోకి దిగుతున్నారు. ముఖ్యంగా పురుషుల క్రికెట్?పై అందరి ఫోకస్ ఉంది. మరి సోమవారం భారత క్రీడాకారులు పోటీపడుతున్న ఈవెంట్ల లైవ్ అప్డేట్లు మీ కోసందఅదరగొట్టిన యశ్వీర్ సింగ్, రోహిత్ యాదవ్- జావెలిన్ త్రోలో భారత్?కు రెండు మెడల్స్ జావెలిన్ త్రోలో భారత్ రెండు పతకాలను సాధించింది. యశ్వీర్ సింగ్ సిల్వర్ మెడల్, రోహిత్ యాదవ్ బ్రాంజ్ మెడల్ సొంతం చేసుకున్నారు.ఆసియా క్రీడల్లో పురుషుల లాంగ్ జంప్ విభాగంలో భారత్‌కు చెందిన మురళీ శ్రీశంకర్ రజత పతకాన్ని సాధించాడు. 8.07 మీటర్ల దూరం లాంగ్? జంప్?తో అత్యుత్తమ ప్రదర్శన చేశారు.

### బాక్సింగ్?లో భారత్?కు మరో పతకం

బాక్సింగ్?లో భారత్?కు మరో పతకం ఖాయమైంది. పురుషుల 90 కేజీల విభాగంలో కపిల్ పోఖారియా సెమీ ఫైనల్స్‌లోకి దూసుకెళ్లాడు. అతడు దక్షిణ కొరియా బాక్సర్‌పై 5-0తో విజయం సాధించాడు. దీంతో 2026 ఆసియా క్రీడల్లో భారత్?కు బాక్సింగ్ విభాగంలో ఆరో పతకం ఖరారైంది.

ఆసియా క్రీడల్లో మహిళల 400 మీటర్ల హర్డిల్స్ విభాగంలో భారత్‌కు చెందిన విత్య రామ్‌రాజ్ కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. ఆమె ఈ దూరాన్ని 54.75 సెకన్లలో పూర్తి చేశారు.

### కాంపౌండ్ ఆర్చరీ క్వార్టర్ ఫైనల్స్‌లోకి చికిత తనిపర్తి!

కాంపౌడ్ ఆర్చరీ వ్యక్తిగత విభాగంలో చికిత తనిపర్తి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకుంది. ఉత్కంఠభరితంగా సాగిన రౌండ్ ఆఫ్ 16 పోరులో చైనీస్ తైపీకి చెందిన హుసాన్ యూపై నెగ్గింది. ఆమె షూట్-ఆఫ్‌లో విజయం సాధించి క్వార్టర్ ఫైనల్స్‌కు దూసుకెళ్లింది.

మహిళల టెన్నిస్ డబుల్స్?లో భారత జోడీ అంకితా రనా-రుతుజా భోంస్లే ఓటమి ఎదురైంది. కజకిస్థాన్ ద్వయాన్ని ఎదుర్కొన్న మన అమ్మాయిలు 1-5, 3-6, 5-10 తేడాతో ఓడిపోయింది.

### జ్యోతి సురేఖకు షాక్

ఆర్చరీ కాంపౌండ్ మహిళల ఈవెంట్?లో డిఫెండింగ్ ఛాంపియన్, తెలుగమ్మాయి జ్యోతి సురేఖ ఓడిపోయింది. వ్యక్తిగత విభాగంలో జ్యోతి సురేఖ 1/8 ఎలిమినేషన్ రౌండ్?లో సౌత్ కొరియాకు చెందిన యోన్సియో కాంగ్ చేతిలో 146- 150 తేడాతో ఓడిపోయింది. దీంతో పతక పోటీ నుంచి నిష్క్రమించింది.

పురుషుల స్క్వాష్ టీమ్ ఈవెంట్??లో భారత జట్టు చైనాపై నెగ్గింది. 3-0 తేడాతో భారత త్రయం సురాజ్, వీర్ చోట్రాని, వేలవన్ సెంథిల్?కుమార్ విజయం సాధించారు.

### భారత్ ఖాతాలో మరో సిల్వర్

భారత్ ఖాతాలో మరో సిల్వర్ మెడల్ చేరింది. 25 మీటర్ల పిస్టర్ ఈవెంట్?లో ఇషా సింగ్ సత్తా చాటింది. ఈ పోటీలో రెండో స్థానంలో నిలిచి రజత పతకం ముద్దాడింది. ?దీంతో భారత్ సిల్వర్ పతకాల సంఖ్య 17కు చేరింది.

కురష్?లో పింకీ బల్హారాకు బ్రాంజ్ మెడల్ వచ్చింది. 78 కేజీల విభాగంలో సెమీఫైనల్?లో ఆమె సుమిన్ మో (కొరియా)పై 5-0 తేడాతో ఓడిపోయింది. దీంతో కాంస్యంతో సరిపెట్టుకుంది. అంతకుముందు భారత బాక్సర్ లవ్లీనా బోర్గోహెయిన్?కు 75 కేజీల విభాగంలో పతకం ఖాయమైంది. ఆమె క్వార్టర్ ఫైనల్?లో సియోన్ సుయెన్ (సౌత్ కొరియా)పై 30-27 తేడాతో నెగ్గింది.

25 మీటర్ల పిస్టల్ ఈవెంట్?లో ఇషా సింగ్ ఫైనల్?కు దూసుకెళ్లింది. క్వాలిఫికేషన్ ఈవెంట్?లో 580 పాయింట్లు సాధించిన 8వ స్థానంలో నిలిచి ఫైనల్?కు అర్హత సాధించింది.

### మను బాకర్?కు మళ్లీ నిరాశ

ఒలింపిక్ పతక విజేత మను బాకర్?కు 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్?లోనూ నిరాశే ఎదురైంది. ఆమె ఫైనల్?కు అర్హత సాధించలేదు. క్వాలిఫికేషన్ రౌండ్?లో 579 పాయింట్లతో 11వ స్థానానికి పరిమితమైంది. ఆమెతోపాటు రాహి సర్నోబాట్ (568 పాయింట్లు) 30వ స్థానంతో నిష్క్రమించింది.

### కురష్?లో పతకం ఖాయం

ఆసియా క్రీడల్లో కురష్?లో భారత్?కు పతకం ఖాయమైంది. 78కేజీల విభాగంలో పింకీ బల్హారా సెమీఫైనల్?కు దూసుకెళ్లింది. ఆమె క్వార్టర్స్?లో సౌత్ కొరియాకు చెందిన గరమ్ లియాను 3-0తో ఓడించింది. కాగా, పింకీ గతంలో 2018 ఆసియా క్రీడల్లో సిల్వర్ నెగ్గింది.

పురుషుల వాలీబాల్?లో భారత్?కు వరుసగా రెండో విజయం దక్కింది. హాంగ్?కాంగ్?తో జరిగిన మ్యాచ్?లో టీమ్ఇండియా 3-0తో నెగ్గింది.

### క్రికెట్?లో సెమీఫైనల్?కు భారత్

ఆసియా క్రీడల్లో భారత్ క్రికెట్ జట్టు సెమీఫైనల్స్?కు దూసుకెళ్లింది. అయితే ఇవాళ అఫ్గానిస్థాన్?తో జరగాల్సిన క్వార్టర్ ఫైనల్స్ మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయ్యింది. మైదానం చిత్తడిగా ఉండడంతో టాస్ పడకుండానే మ్యాచ్?ను రద్దు చేశారు. దీంతో అత్యుత్తమ ర్యాంకింగ్ కారణంగా టీమ్ఇండియా సెమీస్?కు అర్హత సాధించింది. అయితే తదుపరి రౌండ్?కు వెళ్లినా, భారత క్రికెట్ జట్టు ఆట చూద్దామనుకున్న అభిమానులకు నిరాశే ఎదురైంది. అంతకుముందు పాకిస్థాన్- హాంగ్?కాంగ్ మధ్య జరగాల్సిన మ్యాచ్ కూడా రద్దయ్యింది.

# వైరల్ జ్వరం తగ్గినా దగ్గు తగ్గడం లేదా? ఈ విషయాలు తెలుసుకోండి!

### వైరల్ జ్వరం, జలుబు, గొంతు నొప్పి తగ్గిపోయినా.. కొంతమందికి దగ్గు మాత్రం వెంటనే తగ్గదు. అసలు వైరల్ జ్వరం తర్వాత దగ్గు ఎందుకు తగ్గదు? ఎప్పుడు వైద్యులని సంప్రదించాలి? తెలుసుకుందాం..




ఇంటర్నెట్ డెస్క్: వైరల్ జ్వరం, జలుబు, గొంతు నొప్పి తగ్గిపోయిన తర్వాత కూడా కొంతమందికి కొన్ని వారాల పాటు దగ్గు కొనసాగుతుంది. దీనిని పోస్ట్-ఇన్ఫెక్షియస్ కఫ్ (ఇన్ఫెక్షన్ తర్వాత వచ్చే దగ్గు) అంటారు. వైరస్ శరీరం నుంచి తొలగిపోయిన తర్వాత కూడా గొంతు, శ్వాసనాళాల్లో వాపు, సున్నితత్వం కొంతకాలం ఉండటం వల్ల దగ్గు కొనసాగవచ్చు.

### చల్లని గాలి, దుమ్ముతో దగ్గు పెరగొచ్చు

వైరల్ ఇన్ఫెక్షన్ తర్వాత శ్వాసనాళాలు కొంతకాలం సున్నితంగా ఉంటాయి. దీంతో చల్లని గాలి, దుమ్ము, ఘాటైన వాసనలు, ఎక్కువగా మాట్లాడటం లేదా నవ్వడం వంటి వాటితో కూడా దగ్గు రావచ్చు. ఇన్ఫెక్షన్ సమయంలో శరీరంలో శ్లేష్మం (కఫం) ఎక్కువగా తయారవుతుంది. ముక్కు లేదా సైనస్ నుంచి ఈ శ్లేష్మం గొంతు వెనుక భాగంలోకి కారడాన్ని పోస్ట్-నాసల్ డ్రిప్ అంటారు. దీని వల్ల గొంతులో చికాకు ఏర్పడి, ముఖ్యంగా రాత్రివేళ దగ్గు ఎక్కువ కావచ్చు.

### దగ్గు ఎన్ని రోజులు ఉంటుంది?

వైరల్ శ్వాసకోశ ఇన్ఫెక్షన్ తర్వాత 3 నుంచి 8 వారాల వరకు దగ్గు కొనసాగవచ్చు. దీనిని పోస్ట్-ఇన్ఫెక్షియస్ లేదా సబాక్యూట్ కఫ్ అంటారు. సాధారణంగా ఇది క్రమంగా తగ్గిపోతుంది. అయితే 8 వారాలకు మించి దగ్గు కొనసాగితే వైద్యులని సంప్రదించాలి. ఆస్తమా, యాసిడ్ రిఫ్లక్స్, దీర్ఘకాలిక ముక్కు సమస్యలు లేదా ఇతర ఊపిరితిత్తుల సమస్యలు ఉన్నాయేమో పరీక్షించాల్సి రావచ్చు.

### దగ్గుకు యాంటీబయాటిక్స్ అవసరమా?

వైరల్ ఇన్ఫెక్షన్ తర్వాత వచ్చే సాధారణ దగ్గుకు యాంటీబయాటిక్స్ అవసరం ఉండదు. ఎందుకంటే యాంటీబయాటిక్స్ వైరస్‌లపై పనిచేయవు. అవసరం లేకుండా వీటిని వాడితే దుష్ప్రభావాలు రావడంతో పాటు భవిష్యత్తులో యాంటీబయాటిక్స్ పనిచేయకపోయే ప్రమాదం కూడా ఉంటుంది. బ్యాక్టీరియల్ న్యుమోనియా, బ్యాక్టీరియల్ సైనసైటిస్ లేదా కోరింత దగ్గు వంటి ఇన్ఫెక్షన్లు ఉన్నాయని వైద్యులు నిర్ధారించినప్పుడు మాత్రమే యాంటీబయాటిక్స్ తీసుకోవాలి.

### దగ్గు తగ్గడానికి ఏం చేయాలి?

దగ్గు నుంచి ఉపశమనం పొందేందుకు కొన్ని సాధారణ జాగ్రత్తలు పాటించవచ్చు.తగినంత నీరు తాగాలి.వేడి పానీయాలు తరచుగా తీసుకోవచ్చు.పొగ, దుమ్ముకు దూరంగా ఉండాలి.ఏడాది పైబడిన పిల్లలు, పెద్దలు తేనె తీసుకోవచ్చు.ముక్కు సమస్య ఉంటే సెలైన్ నాసల్ రిన్స్ ఉపయోగపడవచ్చు.కొంతమందికి ఆవిరి పట్టడం వల్ల ఉపశమనం లభించవచ్చు. అయితే వేడి నీటితో జాగ్రత్తగా ఉండాలి.ఈ లక్షణాలు ఉంటే వైద్యులని సంప్రదించాలి దగ్గు తగ్గకుండా రోజురోజుకూ పెరుగుతుంటే లేదా మూడు వారాల తర్వాత కూడా ఎలాంటి మెరుగుదల లేకపోతే వైద్యులని సంప్రదించడం మంచిది. దగ్గుతో పాటు ఈ లక్షణాలు ఉంటే తప్పనిసరిగా వైద్య పరీక్ష చేయించుకోవాలి:

### ఆయాసం లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది

ఛాతీ నొప్పి గురక అధిక జ్వరం కఫంలో రక్తం కారణం తెలియకుండా బరువు తగ్గడం స్వరంలో మార్పు తీవ్రమైన నీరసం అవసరాన్ని బట్టి వైద్యులు ఛాతీ ఎక్స్‌రే, క్లినికల్ పరీక్షలు లేదా ఊపిరితిత్తుల పనితీరు పరీక్షలను సూచించవచ్చు.మొత్తంగా.. వైరల్ జ్వరం తగ్గిన తర్వాత కొంతకాలం దగ్గు కొనసాగడం సాధారణమే. అయితే దగ్గు ఎక్కువకాలం కొనసాగినా, తీవ్రత పెరిగినా లేదా ఇతర అనారోగ్య లక్షణాలు కనిపించినా స్వయంగా మందులు వాడకుండా వైద్యులని సంప్రదించడం మంచిది.

# ఇంటి వైద్యం.. నిండు నూరేళ్ల భాగ్యం!

### నేడు జాతీయ ఆయుర్వేద దినోత్సవం




హైదరాబాద్: నేటి హైటెక్ యుగంలో మారిన జీవనశైలి, మానసిక ఒత్తిళ్లు, ఆహారపు అలవాట్లు మానవాళిని రకరకాల ఆధునిక రుగ్మతల వైపు నెడుతున్నాయి. మధుమేహం, అధిక రక్తపోటు, ఊబకాయం, నిద్రలేమి వంటి సమస్యలు ప్రతి ఇంటా సాధారణమైపోయాయి. ఇలాంటి తరుణంలో వేల ఏళ్ల నాటి మన భారతీయ ప్రాచీన వైద్య విధానం 'ఆయుర్వేదం' ప్రాధాన్యం మళ్లీ గుర్తుకొస్తోంది. కేవలం రోగాన్ని నయం చేయడమే కాకుండా... అసలు రోగమే రాకుండా నివారించే ఉత్తమ జీవన విధానాన్ని ఆయుర్వేదం ప్రపంచానికి చాటిచెబుతోంది. ఈ నేపథ్యంలో సెప్టెంబరు 23న దేశవ్యాప్తంగా 'జాతీయ ఆయుర్వేద దినోత్సవం' జరుపుకునేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

### మూడు దోషాల సమతుల్యతే ఆరోగ్యం

ఆయుర్వేదం ప్రకారం మానవ శరీరంలో వాత, పిత్త, కఫ అనే మూడు దోషాలు ఉంటాయి. ఇవి సమతుల్యంగా ఉన్నప్పుడు మనిషి ఆరోగ్యంగా ఉంటాడని, అసమతుల్యత ఏర్పడినప్పుడు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఆయుర్వేదం కేవలం వ్యాధులకు చికిత్స అందించడానికే పరిమితం కాకుండా.. వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడానికీ ప్రాధాన్యం ఇస్తుంది. ప్రస్తుతం మధుమేహం, రక్తపోటు, ఊబకాయం, మానసిక ఒత్తిడి, నిద్రలేమి వంటి జీవనశైలి సంబంధిత సమస్యలు పెరుగుతున్నాయని నిపుణులు పేర్కొంటున్నారు. సకాలంలో భోజనం చేయడం, తగినంత నిద్ర, వ్యాయామం, ప్రకృతి సిద్ధమైన ఆహారం తీసుకోవడం వంటి ఆయుర్వేద జీవన విధాన సూత్రాలు ఆరోగ్య పరిరక్షణకు దోహదపడతాయని చెబుతున్నారు.

### జాతీయ వైద్య విధానంగా గుర్తించాలి

మన దేశ సాంప్రదాయ వైద్య పద్ధతులను ప్రపంచ దేశాలు గుర్తించాయి. సామాన్యుల జీవన స్థితిగతులు మెరుగుపడాలంటే ఆయుర్వేదంపై ప్రభుత్వం మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. మన సాంప్రదాయ వైద్య పద్ధతి అయిన ఆయుర్వేదాన్ని జాతీయ వైద్య విధానంగా గుర్తించాలలి. జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎర్రగడ్డలోని ఆయుర్వేద వైద్య కళాశాలలో మూడు రోజులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

### ఆరోగ్యం కోసం ఆయుర్వేదం

విశ్వ ఆయుర్వేద పరిషత్, తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఆయుర్వేదంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించాం. అందులో భాగంగా ఆశావర్కర్లు, స్వయం సహాయక సంఘాలు, పాఠశాలలు, విద్యార్థి సమూహాలను భాగస్వాములను చేస్తూ ఆయుర్వేద ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఆయుర్వేదం వైద్యశాలకే పరిమితం కాకూడదు, ప్రతి గ్రామానికి, సమాజానికి తేవాలి.

Printed , Published and Owned by POLAGONI ALIVELU, and Printed at Smilys Online, 6-7-48, Vanasthalipuram, Shopping Complex, Rangareddy-500070. Telangana State and Published from 17-10-25, Plot No.H.No. 4-136/12, Turkayamjal Journalist Colony, Rangareddy501510, Telangana State. Editor: POLAGONI ALIVELU. PRGI No. TGTEL/25/A3190. Phone No: +91 7989151815